Regd. No. H. 18.

ఏడుప్రతి 30 పైసలు

శుక్రవారం 11-5-73

"ఆల్విటాల్"

నరముల పటుత్వము, రక్తపుష్టి, వీర్యశక్తి కలిగించి నూతన శేజస్సు నొసంగును.

220 మి. లీ. రూ. 5-90 లు

450 మి. లీ. రూ. 10-90 లు

అన్ని మందుల షాపులలోను దొరకును.

కోరినవారికి కేటలాగు ఉచితం

వి. యస్. శర్మా, రాయాజీవీధి - నెల్లూరు.

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 45 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 18

11-5-73 తేది శుక్రవారంనుండి

నెల్లూరు శ్రీ లీలామహల్ లో

11, 12, 13 తేదీలలో

ఉదయం ఆటలు కలవు

కన్న కొడుకు

నాగేశ్వరరావు, లక్ష్మి నటించిన చిత్రము.

దర్శకత్వం: వి. మధుసూదనరావు.

వేర్పాటు కాంగ్రెస్‌వాదుల అసలురంగు బయటపడింది!



ఏకాకి అయ్యారు–
హైదరాబాదులో
మంగళహారతి
తప్పించుకున్నారు!

(మా హైదరాబాదు విలేఖరి)

ఆంధ్ర వేర్పాటు కాంగ్రెసువాదులు నాగార్జునసాగర్‌లో పి.వి. సభ ఎలకను పట్టాను "బస్లాడ్" (సి.చు.వి)లో పాపలపై పరేట పరిశోధించి కర్నూల పాములు ఉడవు అని కని పెట్టేసేరట. అలాగనే ఆంధ్ర కాంగ్రెసు వేర్పాటువాదలు ఆ ద్రోహమునికి మూల కారణం వ జీవ ముఖ్యమంత్రి పి.వి. అని కాంగ్రెసు శాసనసభాపక్షం ... నికి పి.వి. రాజీనామా పెట్టాలా సుదీర్ఘమయిన తీర్మానం చేశారు. దీనితో వీరి అసలురంగు బయటపడింది.

తీర్మానం ఎక్కువభాగం ఈ సిద్ధాంతం ప్రతిపాదించి, స్థిరీకరించడానికే వినియోగ మయింది. ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర నిర్మాణం ఆశిస్తుగా జరగలది అందుకు వెంటనే చర్యలను తీసుకోవల్సిందన్న తీర్మాన భాగం తమ గవ్యస్థానాన్ని తాము మర్చిపోలేదని ... హైదరాబాదునకు సాధికొనని విమతుల ... తీర్మానాన్ని బుట్టదాఖలు చేయడం; చెప్పకుండా కాంగ్రెసు నుండి విడిపోయామన్న నిర్ణయాన్ని వాతావరణం అని రూపు రేఖలు లేకుండా తీర్మానించకపోవడం రెండోది. అసలు వేరేపార్టీ పెడదామన్న నిర్ణయం ముఖ్యస్వాము కమిటీయే అంగీకరించలేదు.

వారి వైఖరిని చూసి, తమకు సమర్థించే వారు ... సంగతి గ్రహించి కూడా నాయకుడు బి.వి. సుబ్బారెడ్డి మరింకంగా ... పార్టీ పెట్టక పోతే, కాంగ్రెసులోనే ఉంటే అటు తీరు పోకపోతే ప్రజలు మమ్మల్ని క్షమించరు, చరిత్ర హీనులుగా పరిగణిస్తారు అన్నారు. సభ అయినా చెప్పినా ఏమి చేశామో తుది వరకే నిలబడేది 30 మంది మాత్రమే పుటా..., మెజారిటీ అభిప్రాయాన్ని పక్కింటామని నిష్కర్షగా చెప్పారు.

దీంతో వేర్పాటు కాంగ్రెసువాదుల నాయకత్వం ఎంతటి అవకాశవాద వైఖరిని అవలంబించిందో తెలుస్తుంది. అంతే కాకుండా పి.వి. నిజాయితీకి ... తీర్మానంపట్ల పావన, నాయకుడు బి.వి. కి ఆశ్చర్యం కలిగించింది. అటువంటి తీర్మానం వస్తుందనే ఆయన అనుకోలేదు! ఆ తీర్మానం పాసయ్యాక మాత్రం 'నిజమే. ఆందోళన ఉధృతికి పి.వి. చర్యలే కారణం' అన్నారు. రాజీనామా చేసిన తర్వాత మీకు పి.వి. మధ్య అభిప్రాయ భేదాలున్నాయా అని అడిగిన ప్రశ్నకు లేదు ఏమీలేవు మాకు ఎప్పుడూ స్నేహసంబంధాలున్నాయన్న బి.వి. యేనా యీయన?

కార్యవర్గ సమావేశాల్లోనే బి.వి. కి తెల్పకుండా తాను వికారం అయానని అంత కనే ఆంధ్ర ఎన్.జి.వో.జ ప్రభుత్వ ఉద్యోగ సిబ్బంది సభలో మాట్లాడుతూ "కాంగ్రెసు లోని వుంటూ ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడాలా లేక కొత్తపార్టీ పెట్టుకొని పోరాటం సాగించాలా అనే అంశంపై ఎవరికి కోరిన నిర్ణయాలు వారు చేసుకుంటున్నారు" అని బి.వి. చాటిపోయాడు. "ఈ 85 మంది వారి పోతుండా చూచుకోవాలని కృష్ణమూర్తి నాయుడు వంటివారు ఆందోళన చెందు తున్నారు" అనికూడా ఆందోళన వ్యక్తం చేశాడు అంతే మాకో రాజపోతే ఎవరి దారి వారిదేనని చెప్పారన మాట కొందరు! నిరాశానిస్పృహలతో కూడినది ఆయన ప్రసంగం. "నేను కడప పోలీసుకాల్పుల నాడు, అక్కడే చనిపోయివుంటే బాగుం డేది, పాపపోయి బ్రతకడానికంటే" అని చేసిన గద్గద స్వరంతో బంధనం దానికి తార్కాణం.

ఏదిఏమయినా హైదరాబాదులో బి.వి. కి మంగళహారతి పాడేవారే–లని అగి పూసుకున్నారు. అయినకూడా ... తెలిసి మాట్లాడకుండా పరిస్థితులకు లొంగి పోయాడు. నిజానికి వీరందరు పరిస్థితుల ఒడిదుడుకులకు లోనయిన వేర్పాటువాద నాయకుల యూహగాని వీళ్ళలో నాయకత్వలక్షణాలు ఏకోశానాలేవు. గోదావరి వరదల్లో తేలిపోతున్న దూలం శనే యీ ఉద్యమాన్ని అనుకున్నట్లుగా వుండిపీరి నాయకత్వం.

అసలు వారెంతటి వెనకబడి నాటకమాడిందీ అదృశ్యంగా ఉన్న బ్రహ్మానందరెడ్డికి, నగేందరు, దిసెంబరునెల్లో కథ గుర్తించుకుంటే తెమ్ముగంటే దానికి రుజువుతెలుస్తుంది. పార్లమెంటు మెంబర్లు ఢిల్లీలోకూర్చోని వ్యూహ మెరకుకూర్చిన ప్రణాళికను వసునగానేస్తూవచ్చారు. అందులో కామ్మారెడ్డి వెంగళరావుకు సత్యనారాయణమంత్రి రాజీనామా గణాదారం చేసి, కాంగ్రెసు పార్టీని వీడి పోతా మన్నారు. రాష్ట్రపతిపాలనతో, పి.వి. మంత్రివర్గం పతనంతో కొత్త ధ్యానం ప్రారంభమయింది. పూసలు తగ్గడం ప్రారంభమైనాయి. నిన్నటి సమావేశంలో ఉద్యమానికి పి.వి. కారకుడని బలిపశువు చేయడంవరకు యీ కొలువులు సాగాయి.

మాజీ ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శ్రీ యం. టి. రాజుగారి ఉపన్యాసమే దీనికి తార్కాణం ప్రత్యేకరాష్ట్రవాదం మాని కమూడదు; నిబంధనల సడలింపే ముఖ్యమని అంతవరకు ఉద్యోగుల ఉద్యమం సాధించవచ్చునని ... అటు తెలంగాణా ఉద్యమం మరికొన్ని హక్కులను సాధించుకోడానికి ఉపయోగపడితే నిబంధనగా రెండు ప్రాంతాలు కలిసి ఉండాలి ఆ ద్రోహ మంత్రయోజిత మెదని అన్నారు. అంతేనా రెండుప్రాంతాలలో వద్దమందికిపైగా చనిపోవల్సొచ్చింది?

ఇటువంటి పరిష్కారం కాంగ్రెసువారే వచ్చినంతమంది కోరారు తెలంగాణా పోరాటం యీనాటి ఈ సంస్కరణలకుదా తీసింది. ... వదలకుండి చనిపోయిన ఆపోరాటం ప్రయోజనం ఇదేనటారు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య. అంతటి త్యాగాలే ... అన్యాయం ... ఆ ద్రోహము ఫలితాలు శ్రీ రాజు సంతృప్తులు కావడంలో వింతయేముంది?

ఇంతకూ తనమంత్రిత్వ కాలంలో ముల్కీ వ్యవస్థకు చెంత బ్రహ్మానందరెడ్డి ముల్కీవ్యతిరేకోద్యమాన్ని రెచ్చగొట్టటానికి సహాయము చేసా కనడానికి రుజువు, సాక్ష్యాలు అక్కరలేదు. మనసా సమైక్యాంధ్రను వాంఛించిన వానే యీసమస్య శాశ్వత పరిష్కారంకూడా సాధించాలనుకోవడం తప్పు కాదు. అయితే పి.వి. నాయకత్వం ఆయనకు సమస్యలనే తెచ్చిపెట్టి బి.వి. పీఠంకి పడితే అలాగ కొట్టుకొపోయారా– ఎందుకంటే స్వాహానాయకత్వ లక్షణాలు అలవర్చుకోలేపోయారంటే.

బ్రహ్మానందరెడ్డి వర్గం తనవాళ్ళను ఉద్యమ రోజుల్లో తప్పించి హీనపర్చేవారు కాని కేంద్రనాయకులో ఆంధ్రుల పట్ల న్యూనతాభావం కలిగేలా చేశారు. పి.వి. రాజకీయ వ్యూహంలో తమ ఐక్యానే వాడు. పి.వి. స్థానం తను తెలుసు కోవాలి. అందుకనే ఆంధ్ర తెలంగాణా

– తరువాయి 7 వ పేజీలో

శ్రీ మల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానము,
జన్నవాడ, కోవూరు తా॥, నెల్లూరుజిల్లా.

బ్రహ్మోత్సవములు

22.5.73 తేది మొదలు 1.6.73 తేది వరకు

29—5—73 తేది మంగళవారం "వెండి నందిసేవ"
30—5—73 తేది బుధవారం "రథోత్సవము"
31—5—73 తేది గురువారం మ. 12 గం॥ "కల్యాణోత్సవం"
రాత్రి: "తెప్పోత్సవం"
1—6—73 తేది శుక్రవారం "ఏకాంతసేవ"

గాన భక్తులెల్లరు విచ్చేసి శ్రీ మల్లికార్జునస్వామి, కామాక్షితాయి వారల అనుగ్రహపాత్రులు కావలసినదిగా ప్రార్థన.

— ఇట్లు ధర్మకర్తల విధేయులు —

వి. జయరామిరెడ్డి, కార్యనిర్వాహణాధికారి.

శ్రీ డాక్టర్ జె. ఈశ్వరయ్యగారు, ఛైర్మన్
శ్రీ యశ్. హరిశ్చంద్రారెడ్డిగారు,
శ్రీ జల్లాడి వాసుదేవన్‌గారు,
శ్రీ ఆర్. దశరథ రామిరెడ్డిగారు,
శ్రీ డా. పి. సీతారామరావుగారు,
శ్రీ పి. రామలింగారెడ్డిగారు,
శ్రీ భీమతాటి వెంకయ్యగారు, ట్రస్టీలు.

N.B.: విశేషదినములయందు ప్రత్యేక కార్యక్రమములు కలవు. 4—5—73, 11—5—73, 18—5—73 ప్రతి శుక్రవారం సా॥ 5 గంటలనుండి శ్రీ అమ్మవారికి భక్తులచే సమర్పింపబడిన వస్త్రములను బహిరంగవేలములో విక్రయించబడును.

శ్రీ వేదగిరి లక్ష్మినరసింహ స్వామివారి దేవస్థానం

నరసింహులకొండ – నెల్లూరు తా॥ జిల్లా,

శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవములు

10.5.73 తేది గురువారంనుండి 20.5.73 తేది ఆదివారంవరకు జరుపబడును.

14-5-73 తేది	హనుమంతసేవ
15-5-73	బంగారు గరుడవాహనసేవ
16-5-73	కళ్యాణం. (సా॥ 6 గం. నుండి)
17-5-73	ఉదయం రథోత్సవం.

విద్యుద్దీపాలంకరణాలు, బాణాసంచావేడుకలతో అతివైభవముగా జరిపించబడును. భక్తులెల్లరు విచ్చేయ ప్రార్థన

కొండపై మంచినీటికొళాయిలు అమర్చబడియున్నవి.

నరసింహులకొండ, ఇట్లు,
తే 25-4-73. ధర్మకర్తలు & ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

★ జమీన్ రైతు ★

శ్రీ ప్రమాదీచ వైశాఖ శుద్ధ నవమి శుక్రవారం 11-5-73

హాస్టళ్ల స్వాధీనం

రాష్ట్రంలోని ప్రయివేటు హాస్టళ్ళను ప్రభుత్వం స్వాధీనం చేసుకోదలచినట్లు సలహాదారు శ్రీ శర్మ ప్రకటించారు. దీనికి ఎక్కువ మంది హర్షామోదాలు ప్రకటించారు. కాని వీరు ఈ మహర్షాన్ని ప్రకటించే ముందు, ఈ సమస్యనుగూర్చి లోతుగా ఆలోచించారో లేదో తెలియదు.

అవినీతికి హాస్టళ్ళు నిలయాలుగా వుంటున్నాయనే ఆరోపణ ఆందోళన చాల కాలంగా వుంది. హాస్టళ్ళన్నిటిని ప్రభుత్వ స్వాధీనం చేసుకోవాలనే కోర్కెకూడా దీర్ఘకాలం నుండి వెలిబుచ్చబడుతున్నది. ప్రభుత్వం కొత్తగా కొన్ని హాస్టళ్ళను నిర్వహించడంతప్ప, పాత వాటిని ఇప్పటివరకు స్వాధీనం చేసుకోలేదు. ఆ సాహసం శర్మవంటి సలహాదారుకే సాధ్యం!

హాస్టళ్ళలో అవినీతి వున్నదనే విషయంలో అభిప్రాయ భేదాలకు తావులేదు. కొందరికి అవి అర్జనమార్గాలు; సంపన్నతకు సోపానాలు. హాస్టళ్ళను ఆధారం చేసుకొని అభివృద్ధిచెందిన వారెందరున్నా, ఆ అపవాదుకు ఆస్కారం ఏర్పడింది. ఇందులో శోచనీయమైన విషయం; వివిధ వర్గాలకు చెందిన పేదవర్గాల సౌకర్యానికి హాస్టళ్ళేర్పడ్డాయో, ఆ వర్గాల వారి పేరిట నడుస్తున్న హాస్టళ్ళే మరీ అధ్వాన్నంగా వున్నాయి. హాస్టళ్ళను నిర్వహించిన ఆ వర్గాలవారు స్థితిమంతులుగా పోయివున్నారు.

హాస్టళ్ళలో అవినీతి అంటే అది అనేక రకాలుగా వుండవచ్చు. విద్యార్థుల నోరు కొట్టి, వారిని అర్థాకలితో అలమటింపచేసి సంపాదించవలసిన అవసరముండదేమోనని మా అభిప్రాయం. కాలం మారింది; ప్రతి ఒక్క వర్గంలో చైతన్యం వచ్చింది; అటువంటప్పుడు తమకు తిండిపెట్టకుండా హాస్టలు నిర్వాహకులు భోంచేస్తే హాస్టలు విద్యార్థులు నోరు మూసుకొని వుంటారనుకోవడానికి లేదు. నిర్భయంగా దోపిడీచేసే అవకాశాలున్నాయనుకోవడం కూడా పొరపాటు. సంపాదనకు ఇతర మార్గాలుండాయి. ఒకసారి ఒక సభలో శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు మాట్లాడుతూ, నిర్దుష్టంగా నడిపినా, నెలకు ఒక్కొక్క పిల్లవానికి ఒక్కొక్క రూపాయిచొప్పున మిగులు తుందని చెప్పినారు. హాస్టళ్ల నిర్వహణలో అపారమైన అనుభవమున్నవారు శ్రీ రాఘవయ్యగారు. అందువల్ల వారి అభిప్రాయానికి విలువివ్వక తప్పదు. హాస్టలు నిర్వాహకులలో నీతివంతులు, నిజాయితీపరులు కొందరైనా వున్నారని అంటుంటాము. పిల్లవానికి రూపాయిచొప్పున న్యాయంగా మిగిలే ఆ మొత్తాన్ని అలాంటివారిలో ఎందరైనా లెక్కల్లో కనపరచడమో, లేక ప్రభుత్వానికి తిరిగియివ్వడమో కాని ఎంతమంది చేశారో తెలియదు.

సంపాదనకున్న ఇతర మార్గాలు— హాస్టలులో విద్యార్థులసంఖ్యను వున్న దానికంటె పెంచిచెప్పడం; పలుకుబడి వుపయోగించి ఎక్కువగ్రాంటును మంజూరు చేయించుకోవడం ముఖ్యమైన ఆదాయ మార్గంగా వుంటుందని మా అభిప్రాయం. రెండవది— హాస్టలులోవున్న విద్యార్థులందరూ ప్రతిపూట భోజనానికి వుండక పోవచ్చు. ముఖ్యంగా పట్టణాలలోని హాస్టళ్లలో గైర్హాజరయ్యేవాళ్ళు ఎక్కువగా వుండవచ్చు. అందువలన వారివల్ల కొంత మిగులు వచ్చునని మా అభిప్రాయం.

'శేక' పదార్థాల అమ్మకంవల్లకూడా అర్జనజరుగుతున్నదనే అపవాదొకటుంది. ఇవి యథార్థంగా వుండవచ్చు, కాని ఇందులోనూ గమనించదగిన అంశాలు ఒకటి రెండున్నాయి. హాస్టళ్లకు యిచ్చినదంతా అమ్ముకొనితిన్నవారు వుండవచ్చు; కాని అటువంటివారు తక్కువ వుంటారేమోనని మా అభిప్రాయం. పిల్లలకు అవసరమైనంత వరకు వుపయోగించి, మిగిలింది అమ్ముకున్నవారూ వుంటారు. అటువంటివారే ఎక్కువగా వుంటారేమోనని మా అభిప్రాయం. పేదసాదలకోసం విదేశాలనుండి వుదారంగా యిచ్చిన పదార్థాలను స్వార్థానికి దుర్వినియోగం చేయడం నీచమనడం తప్ప, దీనివల్ల హాస్టలు విద్యార్థులకుజరిగే అన్యాయమేమీ లేదు. ఈ హాస్టళ్ళదేంది; ఈ పాలపొడి వగైరా విషయాల్లో కారిటాస్ సేవా సమాజ్ వంటి అధర్మ సంస్థలలో వున్నవారే అవినీతికరంగా ప్రవర్తించారు, ఉన్నతోద్యోగులనుకునే వారు అపాత్రులుగా వ్యవహరించారు. వీరేకాదు, పిల్లల మధ్యాహ్న భోజనానికి వుద్దేశింపబడిన ఈ పదార్థాలు స్కూలుమొదలు జిల్లా పరిషత్తులవరకు అన్నిస్థాయిలలో ఎంతగా దుర్వినియోగం కాలేదు? అందువల్ల ఈ అమ్ముకొనితినే బాధ్యతను హాస్టళ్ళనిర్వాహకులకే ఆపాదించడం సమంజసంకాదు. మన సంఘాన్ని పట్టిపీడిస్తున్న దుర్గుణాలలో దీనిని ఒకటిగా తీసుకోవడం బాగుంటుంది. ఇప్పుడు ఈ పాలపొడి దుర్వినియోగానికి ఆస్కారం లేకుండా పోయిందనుకుంటాము. అందుకు సంతోషించాలి.

ఇంకా చెప్పదలచిందేమంటే; హాస్టలు నిర్వాహకుల అవినీతివల్ల విద్యార్థులనోరు కొట్టవలసిన అవసరం అంతగా లేదేమోనని. కాని అటువంటివి ఎక్కడా వుండదని చెప్పలేము. అసలు పెద్దలోపం ప్రభుత్వ విధానంలోనే వున్నదనిపిస్తుంది. హాస్టళ్ళలోవుండే విద్యార్థులు ఒక్కొక్కరికి ఇరవైమూడు రూపాయల వంతున గ్రాంటు ఇస్తుంది ప్రభుత్వం; ఆ గ్రాంటు హాస్టళ్లలోని విద్యార్థులందరికి ఇవ్వదు. సాధారణంగా వందమందివుంటే, యాభై మందికో, అరవైమందికో యిస్తుంది. వివరంగా ఇంకా ఎక్కువ తంత్రాలు పడగలిగితే అంత ఎక్కువ గ్రాంటు లభ్యమవుతుంది. వందలో యాభైమందికి గ్రాంటుయిస్తే, తక్కినవారికి ఎక్కడ నుండి తెచ్చిపెట్టాలి? ఇంకోవిషయం— ఇచ్చే ఇరవైమూడురూపాయలు భోజనం ఒక్కదానికేనా; ఇతర వసతులన్నిటికి అందులోనుండే భరించాలి. ధరలు ఆకాశాన్నంటిపోతున్న ఈ రోజుల్లో ఈ ఇరవైమూడురూపాయలు ఒక్కవిద్యార్థి ఒక్కపూట భోజనానికి సరిపోతుందా? ఒక్కపూటకే సరిపోని మొత్తంతో, ముప్పూట పంచభక్ష్య పరమాన్నాలు వడ్డించాలని ప్రభుత్వం ఎట్లా ఆశిస్తుంది? గాలి, వెల్తురు, ఇతర ఆధునిక సౌకర్యాలు కల్గిన విశాలమైన అద్దె హాస్టళ్ళకుండాలని ఎట్లా అనుకొంటుంది? అర్భకులైన పిల్లలకైతే, నెలకు పదునెందు రూపాయలేనట! ఒక్కపూట గతికి సరిపోతుందా ఈ మొత్తం? అదే— ప్రభుత్వం కొన్ని హాస్టళ్ళను నిర్వహిస్తున్నది. అందులోని విద్యార్థులకు బోర్డింగ్ గ్రాంటు ఇరవైమూడు రూపాయలే కాని గృహవసతి, తదితర నిర్వహణ ఖర్చు అదనంగా వస్తుంది. అదనంగా వచ్చేది తలకు పదిహేను మొదలు ఇరవైరూపాయలవరకు వుంటుంది. అంటే ప్రయివేటు హాస్టళ్లలోని విద్యార్థికి ఇరవైమూడు రూపాయలైతే, ప్రక్కనే వున్న ప్రభుత్వహాస్టలు విద్యార్థికి నలభైమూడు రూపాయలు ఇవ్వబడుతున్నమాట. ఇటువంటి పరిస్థితుల్లో ప్రయివేటు హాస్టళ్ళలో 'అవినీతి' లేకుండా ఎట్లాపోతుంది? ఒక విధంగా ప్రభుత్వమే అవినీతిని, లోపాయికారితనాన్ని ప్రోత్సహిస్తున్నదనాలి!

హాస్టళ్ళు నిర్వహించే వాళ్ళందరూ సంఘ సేవకులని, స్వార్థరహితులని, ప్రభుత్వ గ్రాంటులతో ప్రజల విరాళాలతో వాళ్ళు హాస్టళ్ళు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తే అది పెద్ద పొరపాటు. ఆ రోజులలో, జిల్లాకు నాలుగైదు హైస్కూళ్ళున్న రోజుల్లో ఆ విధంగా ఆశించడం వుచితమేకావచ్చు; కాని వూరూరా హైస్కూళ్ళు, కాలేజీలున్న ఈ రోజుల్లో వందలాది హాస్టళ్ళు నిర్వహించవలసిన ఈ రోజుల్లో, అంతమంది నిస్వార్థ సంఘ సేవకులున్నారని భావించడం అసంభవమైన ఊహే అవుతుంది. అందువల్లే హాస్టల్ సౌకర్యం కల్గించదలచుకున్నప్పుడు దానికి తగిన నిధులు మంజూరు చేయకపోవడం ప్రభుత్వం చేసిన తప్పని మా అభిప్రాయం. చాలా నిధులతో పూర్ణము ఆశించడం పొరపాటనిగాదా మా అభిప్రాయం.

ప్రభుత్వం తీసుకున్నందువల్ల అవినీతి పోతుందని ఆశించడం భ్రమే, వెర్రితనమే! అవినీతి హాస్టలు నిర్వాహకులలోనే కాదు, అధికారులలోనూ వుంది. పర్యవేక్షించే అధికారులలోనూ, గ్రాంటు మంజూరుచేసే అధికారులలోనూ అవినీతి లేకుంటే, హాస్టళ్ళలో అవినీతి ఎట్లా వుంటుంది? అని యోచించం! రేపు ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నా, వుద్యోగస్తులే కదా నడపాలి; ఆ వుద్యోగులే పర్యవేక్షించాలి! అప్పుడు అవినీతి వుండదా? విద్యార్థుల నోరు కొట్టడం వుండదా? ఇప్పుడు ప్రభుత్వ నిర్వహణలో వున్న హాస్టళ్ళు అవినీతి, దుర్వినియోగాలకు అతీతంగా వున్నాయని చెప్పగలరా? అటువంటప్పుడు రేపు మాత్రం పవిత్రంగా వుండగలవని ఎట్లా ఆశిస్తారు? ఇప్పుడు అక్రమంగావున్నా, సక్రమంగా వున్నా అడిగేవానికి ప్రత్యక్షంగా ఒక మనిషి కనపడతాడు. రేపు ఎవర్ని అడుగుతారు? ప్రభుత్వగ్రాంటు ఎప్పటికప్పుడురాదు; నెలల పర్యంతంకూడా రాదు. నిర్వాహకులు అప్పోసప్పోచేసి, వడ్డీలు గిడ్డీలు చెల్లించి; ఆఫీసులచుట్టూ తిరిగి, అప్పులు చేసుకోవలసిన చోట చేసుకొని, ఎంతో శ్రమపడి తెప్పుకొని హాస్టళ్ళు నడుపుతున్నారు. ఇదే పరిస్థితి స్వాధీనం చేసుకున్న తర్వాతకూడా వుంటే ఆ పిల్లలగతి ఏమిగావాలి? ఈ విధంగా వుండదనే నమ్మకం ఏమిటి? ప్రభుత్వం ఎదుర్కోవలసిన ఇటువంటి సమస్యలు ఎన్నోవున్నాయి. కొన్ని చోట్ల హాస్టళ్ళకు ముడిపడి ఎన్నో విద్యాసంస్థలున్నాయి. ఉదాహరణకు నెల్లూరు జిల్లాలోని వాకాడునే తీసుకొంటే— ప్రాథమిక పాఠశాల మొదలు కాలేజివరకు దాదాపు ఇరవై విద్యాసంస్థలున్నట్లున్నాయి. హాస్టళ్ళను స్వాధీనం చేసుకున్నపుడు, ఈ విద్యాసంస్థలను కూడా తీసుకొని నడపాలి. దానికి ప్రభుత్వం సిద్ధమవుతుందా? అది సాధ్యమా? హాస్టళ్ళస్వాధీన సమస్యలో ఇటువంటి ప్రత్యేక సమస్య కూడా వున్నాయి.

ప్రభుత్వ ఆస్పత్రులలో అంతా సక్రమంగా జరుగుతుందని ప్రజ్ఞావంతులెవరూ అనుకోలేరు. ప్రయివేటు మేనేజిమెంటులో అవినీతి ఎక్కువైనంతే, ప్రభుత్వ పెత్తనంలో దానికితోడు ఇతర అనేకదోషాలుకూడా తోడవుతాయి. హాస్టళ్లలో అవినీతి నిరోధానికి స్వాధీనమే మార్గమని మేమనలేము. ప్రయివేటు హాస్టళ్ళకే తగినంతగా గ్రాంటు ఇచ్చి కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపడం ఒక మార్గం. ప్రభుత్వం స్వాధీనం చేసుకోదలిస్తే, వాటి నిర్వహణను వుద్యోగుల అధీనం చేయడం కాకుండ, రామకృష్ణ మిషన్ వంటి నిస్వార్థ సేవాసంస్థలకు అప్పగించడం మరొక సత్తమ మార్గం. హాస్టళ్ళను నిర్వహించడం స్వాధీనం చేసుకునేంత సులభంకాదు. ఈ విషయాన్ని ప్రభుత్వం గుర్తించి హాస్టళ్ళ సక్రమ నిర్వహణకుగల మార్గాలను గూర్చి దీర్ఘంగా, సమగ్రంగా, వాస్తవిక దృష్టితో చర్చించాలి. ఆ పిమ్మట ఒక నిర్ణయానికి రావాలి. తొందరపడి అనవసరంగా [illegible] కోరుతున్నాము.

తాపీ ధర్మారావు అస్తమయం

బహుముఖ ప్రజ్ఞానిధి, గిడుగు అభ్యుదయపథగామి, విప్లవి, వ్యావహారిక భాషోద్యమకర్త శ్రీ తాపీ ధర్మారావు 86 వ ఏట 9 తేదిన కాలధర్మం చెందారు.

తాపీవారినిగూర్చి 'ఆంధ్రజ్యోతి' సంపాదకీయం నుండి యిక్కడ ఉటంకిస్తున్నాము—

"కాలానుగుణంగా మారిన ఒక మహాశయుడు, కడవరకు పెరిగిన ఒక మానవతావాది... నవపథాల ఆయన నిత్యపథికుడు. ...బహువిధ శక్తిసంపన్నుడు కనక కనే అడుగులు తడబడకుండా, ఆయాసపడకుండా ఇంతదూరం ఆయన ప్రయాణం సాగించగలిగాడు... ఆయన రచనా పాటవం సామాన్యమైనదికాదు. కాని అంతకంటె ప్రశంసాపాత్రమైనట్టిది ఆయన రచనావైవిధ్యం."

తాపీవారి 'విజయవిలాస వ్యాఖ్య', 'దేవాలయాలమీద బూతుబొమ్మలెందుకు?', 'పెళ్ళి—దాని పుట్టుపూర్వోత్తరాలు' ఆయన బహుముఖ ప్రతిభకు నిదర్శనలు.

ఆయన ఇంకొంతకాలం జీవించివుంటే ఆంధ్రదేశానికి 'పారిజాతాపహరణ వ్యాఖ్య' అంది వుండేది; ఆయన జీవితచరిత్ర 'కొత్త పాతల మేలుకలయిక' చదివే భాగ్యం మనకు కలిగి వుండేది!

ఆ అసమగ్రగ్రంథాలను ప్రచురించే బాధ్యత నెవరైనా తీసుకోకూడదా!

ఆ మహనీయుని స్మృతికి మా శ్రద్ధాంజలి.

జనవాణి

ప్రతివామనుడూ త్రివిక్రముడుకాలేడు!

విషపూరిత పాటతో ఎవరిమీదనో ఒకరిమీద కాసింత బురదచల్లి చంకలెగరేసుకొనే దౌర్భాగ్య దుర్బుద్ధిశాలురు ఇవ్వాళ మనకు చాలామంది దాపురించారు. ఎదిగే మనుషులనుచూసి గిట్టని వారిని మరగుజ్జులు తమ కుళ్ళుబోతుతనం వెళ్ళగ్రక్కుకోవాలనుకొంటే అందువల్ల వాళ్ళు నవ్వులపాలౌతారు.

వర్ధమాన సమాజ కార్యదర్శియైన ఒకరిపై స్థానిక వారపత్రిక బురదచల్లాలని ప్రయత్నించి, విఫలమై, ఆ బురదను తన నెత్తినే చల్లుకొని సచేలస్నానం ఆచరించింది. అది చేసిన ఆరోపణలన్నీ ఆధారరహితాలని, దురుద్దేశపూరితాలని వర్ధమాన సమాజ కార్యవర్గ సమావేశంలోనే నిరూపించబడింది. (మే 4 తేది 'జమీన్ రైతు' లో 'మాటకచేరి') వర్ధమాన సమాజానికి నేతృత్వం వహిస్తున్న శ్రీ ఆర్. ఎల్. రెడ్డిగారే సమావేశంలో అన్నివిషయాలు సాకల్యంగా పరిశీలించి, ఆరోపణలు అసత్యాలని ప్రకటించగా, మళ్ళీ ఆ స్థానిక వారపత్రికారాజము తనవుకి [illegible] పీకరు పెట్టడం ఆశ్చర్యం కల్గిస్తోంది! ఇదొక విచిత్ర జ్ఞానమేమో!

ఒకరిమీద ఆరోపణలు చేసేముందు ఎంతో పరిశీలన వుండాలి; యుక్తాయుక్త విచక్షణ జ్ఞానం వుండాలి; నిజాయితీ వుండాలి. పత్రికలు నెరపడం, [illegible] జ్ఞానానికెంత మాత్రమూ [illegible]. ఎప్పుడూ వర్ధమాన సమాజంలో ఉంటూ [illegible] క్షేమం చేసే [illegible] దాని స్వరూపాలను [illegible] అడిగే [illegible]! తమ వైషమ్యాన్ని ఆధారం చేసుకొని ఇలాంటి అభూత కల్పనలు సృష్టించడం పెద్దతనమనిపించుకోదు. ఇలాంటి వ్రాతలు వ్రాసినవారు, ప్రకటించిన వారు అపహాస్యం పాలౌతారేగాని, నీలాపనిందలు వేయబడినవారికి జరిగేనష్టమేమీ వుండదు. సహృదయులైన పాఠకులు యిలాంటి తప్పుడు వ్రాతలను నమ్మి అపోహపడే స్థాయిలో లేరు.

[illegible] యీ దోరణి [illegible]. ప్రతి వామనుడూ త్రివిక్రముడు కాలేడు!

కావలి —పడిమాలై సంపత్‌కుమార్ ఎం. వి.

▲

మల్లప్పకాల్వ

నెల్లూరులో మల్లప్పకాల్వ పంటకాల్వగా వుండేది. ఇప్పుడది పెంటకాల్వగా [illegible] హాలునుండి పారుతున్నది. బృందావనంలో రైలుకట్టక్రింద ఆ నీటిని ఎవరో అడ్డగిస్తున్నారు. ఆ నీరు రైలుకట్టకు తూర్పునుండి రామచంద్రారెడ్డి ఆస్పత్రివరకు మురికి చెత్తాచెదారాలతో నిలబడి దుర్గంధభూయిష్ఠంగా వుంది. అక్కడ రోగులకు రోగబాధకంటే ఈ కంపుబాధ ఎక్కువగా వుంది. ఎవరో పర్మిషన్ లేకుండా ఈ మురికినీటిని తమ పొలాలకు మళ్ళించి కొన్నిచేలమందికి ఇబ్బంది పెడుతున్నారు.

మునిసిపాలిటీవారు యీ కాల్వను పెంటకాల్వగానేవుంచి, వారానికొకసారైనా శుభ్రం చేయించకపోతే దోమలబాధతో, దుర్వాసనతో జనం చాలా యిబ్బందుల పాలవుతారు.

నెల్లూరు —ఎన్. వి. రమణయ్య

▲

మద్రాసు బస్టాండులో ముక్కులు పగిలేవాసన!

నెల్లూరు—మద్రాసు బస్టాండులో గ్రంథాలయం రోడ్డు వైపుగా వున్న పాయిఖానా దొడ్డి ప్రయాణీకుల ముక్కులు బద్దలు చేసే వాసన వెదజల్లుతుంటుంది. వానాకాలంలో అయితే ఆ బాధ వర్ణనాతీతం. రోడ్డుకు ఈవలవున్న [illegible] కూడా ఆ దుర్గంధంలో మునిగి తేలుతుంటాయి.

—[illegible] 7వ పేట

నక్సలైట్ లను ఓడించుటకు ఏకైకమార్గం!

నక్సలైట్లను జైళ్లలో అంతకు పూర్వం పెట్టబడిన వ్యారు అత్యాచారాల అమితంగా జరుగుతున్నవని మన కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వానికి సన్నిహితులైన వారూ, వ్యతిరేకులైనవారూ అంతా తెలిసి వలికి, ఇక వారిని విడుదల చేయవలసిందని కోరినారు. ఇందుకై పెద్ద సభలు, సమావేశాలు ప్రదర్శనలు నడపించారు.

అత్యాచారాలు జరిపి దినవారు ఈ కోర్కెను మన్నించడానికి సిద్ధంగా వున్నారు.

గారి హాలో కిమ్ ఇల్ సుంగ్ (పెద్ద పత్రికల ంలో ... యు ప్రకటనల ద్వారా బైట్ మెట్టు పాఠకులకు పరిచయమే) ఉత్తర వియత్నాంలో హో చి మిన్, స్థాపించిన రాజ్యాలు వారికి నమూనాలు.

ఇటువంటి వారిని అత్యాచారాల ద్వారా విడిచటం అసాధ్యం. రాజకీయంగానే వారిని ఓడించగలెను. అందుకొక్కటే మార్గం!

'జనత' రిపబ్లిక్ నెంబర్ 1973లో వాడిలాల్ డగ్లీ ఆ మార్గాన్ని సూచించినాడు. ఈయ 'కామర్స్' పత్రిక ఎడిటర్.

** చుండి జగన్నాథం **

ఇందులోనుంచి రెండు ప్రశ్నలు తలెత్తుతవి. నక్సలైట్లను విడిపించడం నక్సలిజం వల్లనే విడిపించడానికి నందవల్లనా? అట్లయితే, ఆ విడిపించడానికి గల కారణాలేమిటి-నక్సలిజం మళ్ళీ తలయెత్తకూడని పరిస్థితులు దేశంలో రానున్నవా? నక్సలైట్లు విడుదలై విప్లవించినా అవకాశం ఏమీ లేదా?

నక్సలైట్ నినాదం ఏమిటంటే 'చేర్మన్ మావో మా చేర్మన్'! అనగా మావో రాజ్యం వంటి రాజ్యం భారతదేశంలో నిర్మాణం కావాలని వారి అభిలాష. ఉత్తర మారిస్ట్ కాదు. అవ్వాటికి, మన ప్లానింగును చర్చిస్తూ, ఒక భాగంలో ఆయన తెల్పిన విషయం గమనించదగినది దానిసారాంశం: "సామాన్యులకు అవసరాలు, సౌకర్యాలను అందించడానికి చైనాలో అవలంబించిన విధానానికి సమానమైన విధానాన్ని మన పరిస్థితులకనుగుణంగా రూపొందించుకోవడం అవసరమనిపిస్తున్నది." మన ప్లానింగును ఆయన ఖండించలేదు. అందులోని కొన్ని దృష్టాంతాలను మాత్రం విమర్శించాడు.

వాడిలాల్ డగ్లీ మన ప్లానింగ్‌లోని అంశాలను నిర్మాణాత్మకంగా విమర్శించిన తరువాత ఈ విధంగా వ్యాఖ్యానించాడు: "ఇక మనకు ముక్తిమార్గం? ఇంతవరకు జరిగిన కరిబిలో ప్రకారం, పేదరైతులు-వ్యవసాయ శ్రామికులు అధికంగా పాటుపడేట్టు, ఫలవంతంగా పాటుపడేట్టు చూడలేము. శోషణనుంచి వారిని తప్పించలేము. సైంటిఫిక్ పద్ధతులు నేర్పి వాటిని అవలంబించడానికి కావలసిన స్తోమతను వారికి అందించలేము. ఇందులో ఆర్థిక సహాయం కంటె ఎక్కువగా, ఉద్యుక్తమైన ఫలితాలను సాధించడం కోసం చైనా నిర్మాణం చేసిన తాంత్రిక విధానం వంటిది అవలంబించము. చైనా సంపన్నంగాదు; కాని అక్కడ ఎవరు నిపేదలుగారు. అసగా, మన దేశంలోని గ్రామాలలో కొట్టాడిజనం పస్తులు రేటట్లు అక్కడ ఎవరూ లేరు."

ఇంకొదివినండి: "సాదా జీవనంపై

—కొరవ 8 వ పేజీలో



ప్రతిఉదయం ఈదృశ్యం ప్రత్యక్ష్యం!

సంతెదు పుస్తకాల బరువుమోస్తూ టౌన్ బస్సుల్లో ఇరుక్కుని కాలేజీకి వెళుతున్న నెల్లూరు విద్యార్థినుల అగచాట్లు చూడండి! కాలు మోపను స్థలమే లేనట్టు—సీట్ల ముందు వెనక, కిటికీ, తొక్కుకొని, త్రోసుకొని, అద్దాలకు వేళ్లాడుతూ, వ్రేలిగి వదిలి పోతూ కాలేజీకి ప్రయాణిస్తున్నారు. పుష్కర విహారాలకు కాదనే ఈ టౌన్ బస్సులమీద కలెక్టరుగారు కాస్త అనుగ్రహిస్తారా?

ఉన్నాలూరు—

ప్రజావంచకులు వీళ్లు!

"మమ్ములనందరిని ఉద్యమం వైపు మళ్లించి, మాతో కలసి ఉద్యమ కార్యక్రమాలు జయప్రదంగావించి, ఇప్పుడు శ్రీ నివాసులురెడ్డి తప్పుకున్నారు. అధికారంమీద ఆశతో కాంగ్రెస్‌వైపు పోతున్నారు. చివరకు సమైక్యతావాదులవైపుకూడా మొగ్గు చూపుతున్నారు"

ఏప్రెల్ 28 తేదీ నెల్లూరు జైఆంధ్ర ఉద్యమ మహాసభలో శ్రీ సిద్ధారెడ్డి వెంకటరామరెడ్డి ఉపన్యాసభాగం ఇది. ఉద్యమానికి అంకితమైన 'విజయభేరి' పత్రికపై మాటలనిస్తూ శ్రీనివాసులురెడ్డి జైఆంధ్ర ఉద్యమంలో చేరడంలో శ్రీ వెంకటరామరెడ్డి సహకారం స్మరించ దేశాలకు శ్రీనివాసులురెడ్డి బందువులు, మిత్రులు ఆయన్ను ఉద్యమంలో చేర్చేందుకు ప్రయత్నించాలని చెప్పాడనికూడా పునహరించింది.

వెంకట్రామరెడ్డి గూడూరు మున్సిపల్ మాజీ వైస్ చేర్మెన్. 1972 ఎన్నికలలో శ్రీనివాసులురెడ్డికి కొండవలె అండగా నిలచినవ్యక్తి. ప్రత్యేక రాష్ట్రోద్యమలో శ్రీనివాసులురెడ్డి అనుచరుడుగా తమున కలుగు పాల్గొని, జైలుకుకూడా పోయిన వ్యక్తి. ఆ శ్రమ, తొందరపాటుతనము వుండే వుండవచ్చునవ్వు దాంట్లో కుమారుల సహాయ లక్షణాలైన కపటము కుట్ర కుతంత్రములు లేనివ్యక్తి. నిష్కపటి. అట్టి తనకు అతను ఖ్యాతి శ్రీనివాసులురెడ్డి గారినిగూర్చి అంత నిర్మొగమాటంగా మాట్లాడగలిగాడు. సత్యాన్ని కుండబ్రద్దలు కొట్టినట్లు చెప్పిన వెంకటరామరెడ్డిని అభినందించకుండడం ఎట్లా? సెబాష్, వెంకటరామరెడ్డి!

వీరైనా చెప్పవలసినవాళ్లు చెప్పేనే అంతం ఉంటుంది; చెల్లుబడి విలువ. శ్రీనివాసులురెడ్డి రాజకీయాలను వెంకటరామరెడ్డి విమర్శించడంలోనే స్వారస్యం. శ్రీనివాసులురెడ్డి గారిమీద ఇదేమన్నా ఏదేమైనా రైతో, జనార్దనరెడ్డో గనుక ద్వేషంతో చేస్తున్నారు. ఆరోపించటంలేదు విమర్శ సహేతుకమైనదైనా, సకుంఠితమైనదైనా ఆ అపవాదు తప్పేదికాదు. కాని వెంకటరామరెడ్డిగారిని ఏమంటారు? ఆయన చెప్పింది అక్షరాలానిజం అనాలి! శ్రీనివాసులురెడ్డి అవకాశవాదానికి బాధపడి

దాముకోలేక వెళ్ళగ్రక్కుతున్నారు! అంతేగదా!

రాష్ట్ర విభజనంటూ తొలినుంచి కూసే వారు ఇప్పుడు శ్రీనివాసులురెడ్డిగారుగనే వున్నారు. అప్పటికి తెనాలి ఇంకా ఉద్యమంలోకి ఇంకా పూర్తిగా రాలేదు. గుంటూరులో జరిగిన ప్రజాప్రతినిధుల సమావేశం సందర్భంలో ప్రిసిడియంలోకి శ్రీనివాసులురెడ్డిని తీసుకోవాలనుకున్నప్పుడు, కాంగ్రెసేతర నాయకులకు అనవసర అనుమానం కలిగిందట; ఆయన బ్రహ్మానందరెడ్డి నిషిద్ధని నిన్నటివరకు మంత్రిగా వుండి, అందువల్ల ప్రిసిడియంలోకి ఈయన్ను తీసుకోకుండా వుండాలని కొందరు అన్నారట. కాని చివరకు ఎట్లాగో తీసు

యథార్థవాది

కున్నారు. తర్వాత నిష్పాక్షికమైన శ్రీనివాసులురెడ్డి ఉపన్యాసాలు మారిన తర్వాత పావం, అనవసరంగా అనుమానించారని అనిపించింది చాలామందికి. రెవ్వుకొట్టడంలో, సత్యం వినడంలో, ఇందిరాగాంధీని సైతం విమర్శించడంలో తనకుతానే సాటి అనిపించుకున్నాడు శ్రీనివాసులురెడ్డి. శ్రీనివాసులురెడ్డి ఉపన్యాసం వినడానికి జనం వంతులేసుకుంటున్నారు. ఏక నాయకునివల్ల "నిమోదా" కాని శ్రీనివాసులురెడ్డి కల్గిన ఉద్యమానికి తెన్నేటి నాయకత్వ వహిస్తే బాగుండు అనుకున్నారు. నాయకత్వంవల్ల నిర్వహించగల మని శక్తి, విధేయతలతో ప్రకాశించారు శ్రీనివాసులురెడ్డి ఉద్యమానికి అంత తొలి నాయకుడు శ్రీనివాసులురెడ్డి అటువంటి శ్రీనివాసులురెడ్డి ఉదాసీనత వీడాలంటే, వెంకటరామరెడ్డి వారికి ఆశ్చర్యం కలగవచ్చునేమోగాని, శ్రీనివాసులురెడ్డి స్వభావం తెలిసినవారికి ఏమాత్రం కూడా విస్మయం కలగదు.

శ్రీనివాసులురెడ్డి చిత్తశుద్ధితో ఉద్యమంలో దిగినవాడు కాదని మొదటినుంచీ నా నమ్మకం. ఒక్క శ్రీనివాసులురెడ్డి కాదు; ఆయనవలె చాలామంది వున్నారు వారి ఆశయము, లక్ష్యమువేరు. వారిని నెరవేర్చుకోడానికి ఆంధ్రోద్యమం వారికి

—కొరవ 11వ పేజీలో

మానవ జీవిత దర్పణం మహాభారతం

కల్పతరువులాంటి మహాభారతం ఒక్కొక్కరికి ఒక్కొక్క విధంగా ఆశ్రయమిస్తుంది. కామధేనువులాంటి ఆ మహాగ్రంథంనుండి ఒక్కొక్క పండితుడు ఒక్కొక్క రకంగా కోర్కెలు తీర్చుకుంటున్నారు. మహాసముద్రంలాంటి ఆ విజ్ఞానకోశంనుండి ఒక్కొక్క పరిశీలకుడు ఒక్కొక్క రీతిగా రత్నాలు వెలికి తీసుకుంటున్నారు. ఎందరెన్ని కోణాలనుంచి పరిశీలించినా, పరిశోధించినా, తరగని గని అది. వేలాది కావ్యాలకు, లక్షలాది పరిశోధక గ్రంథాలకు మాతృక అయిన మహాభారత గర్భంనుండి మరొక శిశువు జన్మించింది - 6 తేది సర్వమాన సభావేదిక మీద.

తిరుపతి పండితులు శ్రీ కనమలూరు శివరామయ్య ఆంధ్ర మహాభారతం 18 పర్వాలనుండి కొన్ని కథాత్మక ఘట్టాలను ఎన్నుకొని, వాటినుంచి శ్లోకాలను పిండుకొని, అందమైన ఆటవెలదుల్లో, సరళశైలిలో వెలయింపజేశారు. మొదటి మూడు పాదాల్లో మక్తసరిగా కథ, చివరి పాదంలో నీతి- ఇట్లా దాదాపు 700 పద్యాలు వ్యాఖ్యంగా చెప్పారు శివరామయ్యగారు. మూడు దేశికుల అల్లదమేరకు, వాటికో సంగ్రహంగా పరిశీలన చేశారు-ముఖ్యమైన ఘట్టాలలో. ఆ గ్రంథానికి 'ఆంధ్ర మహాభారత కథానీతి సర్వస్వము' నామకరణం చేశారు. అందులో ప్రథమభాగం 6 తేది సర్వమాన సభామధ్యమంలో, కొల్లూరులో, డాక్టర్ బెజ

వాడ గోపాలరెడ్డిగారిచే ఆవిష్కరింపబడింది.

చిన్నవయస్సులో కన్నుమూసిన సహృదయుడు స్వర్గీయ పొన్నలూరు శ్రీనివాసులురెడ్డి స్మృత్యర్థంగా వారిమేనమామ శ్రీ బెజిరెడ్డి కోదండరామరెడ్డి ఈ 'కథానీతి సర్వస్వము' ప్రథమభాగం ప్రచురింపజేశారు. శ్రీ పొన్నలూరు కోదండరామరెడ్డి

గ్రంథావిష్కరణ సభలో డాక్టర్ గోపాలరెడ్డి

ఈ వైశాఖ పండుగ సందర్భంగా జరిగిన కవిరాజులో యిదొక అంశం.

సభను శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి అధ్యక్షించారు. డాక్టర్ గోపాలరెడ్డిగారు గ్రంథావిష్కరణచేస్తూ మహాభారతంమీద ఒక సమీక్షావలోకనం చేశారు

గోపాలరెడ్డిగారి మాటలు వినండి:

"ఈ రోజు పుస్తకప్రచురణ చాలా సులభం. కాని అదినాలలో—త్రాళపత్ర ప్రచారం సాగుటకు చేసి? ఆ తాటాకుపుస్తకాలు ఎవరు నష్టయి చేస్తుండేవారు? అన్ని శాస్త్రాల ఎట్లాచూడారు?- ఇవన్నీ ఊహకు అందని విషయాలు. తిక్కనగారు భారతాంధ్రీకరణ చేయాలంటే తిక్కనకు వ్రాసిన వ్యాసభారతం ఆయనకు చేరాలి; రాజమండ్రిలో నన్నయ వ్రాసిన భారతం నెల్లూరు చేరాలి. మరింకెన్నో పుస్తకాలు, శాస్త్రగ్రంథాలు ఆయనవద్ద వుండనిదే పనిజరిగివుండేదికాదు.

"ఆనాట్లో ఎక్కువగా పాండిత్యం వుండేది. ఎన్నో శాస్త్రాలలోనైనా అగాధ పాండిత్యానార్జించి, అమర కావ్యాలను సృష్టించి, రఘోయేతరాలవారికి వాటిని శాశ్వతంగా ప్రసాదించిపోయిన మహానుభావులు తిక్కనాదులు.

"మహాభారతం వ్యాసమహర్షి పద్దలో ఒకటి. యావద్భారతదేశం ఈ మహా మహాభారతాన్ని చిరకాలం స్మరించుకొంటుంది. మన భావసమైక్యతకవి దోహదకారులు.

"ఉత్తరప్రదేశ్‌లో, యమునాతీరంలో, కాన్పూరుకు 50మైళ్లదూరంలో 'కాల్పి' అనేచోట వ్యాసుడు జన్మించాడని ప్రతీతి. అక్కడ ఆయన మన్దిరంకట్టించిన దేవాలయంకూడా ఒకటుంది. అప్పుడు ఆ యమునానది గర్భంలోకి పోతుందా అనిపిస్తుంది. హస్తినాపురం-ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌కు 40 మైళ్లదూరంలోవుంది. అక్కడొక పురాతనమైన కోటవుంది. రెండుమూడు పెద్దవైన దేవాలయాలు వున్నాయి. ఇంద్రప్రస్థ-ఢిల్లీఅంటున్నారు. యుద్ధంజరిగింది కురుక్షేత్రంలో. ఢిల్లీకి 60మైళ్లదూరంలో హర్యానా రాష్ట్రంలో వుంది. ఇవన్నీ ఒకదానికొకటి సంబంధించినట్లు కనపడవు.

"ఇక భారత విషయం- వ్యాసమహర్షి ధృతరాష్ట్ర పాండురాజుల పుట్టుకకు కారణభూతుడయ్యాడు. ఇంకా ఆయన

—కొరవ 8 వ పేజీలో

అనకాపల్లిలో కొత్త కేంద్రం

కొబ్బరి నారు–కూరగాయల విత్తనాలు

అనకాపల్లి అనగానే బెల్లం దిమ్మలూ, చెరుకు పరిశోధనా కేంద్రము గుర్తుకు వస్తాయి. కాని అదే అనకాపల్లిలో మరొక దిశలో మంచి కృషిచేస్తున్న మరొక కేంద్రముంది. అదే వ్యవసాయ శాఖవారి 'విత్తనాల, కొబ్బరినారు ఉత్పత్తి కేంద్రము'.

పోషకాహార పథకం (ఎ.ఎన్.పి) క్రింద రాష్ట్రంలో వున్న రెండు విత్తనోత్పత్తి కేంద్రాలలో ఇది ఒకటి. రాష్ట్రం

శ్రీ వి. పాండు రంగరావు

మంతటా, మొత్తం 46 పోషకాహార బ్లాక్‌లున్నాయి. వాటిలో మూడు (కొయ్యూరు, పక్కపల్లి, అరకు) విశాఖ జిల్లాలో వున్నాయి.

ప్రస్తుతం రాష్ట్రంలో కావలసినంత మంది గ్రామసేవకులున్నందున కొత్తవారి శిక్షణ మానివేశారు. తప్పనిసరిగా శాఖీయ 9 ఎకరాలమేర విస్తరించిన ఈ అనకాపల్లి కేంద్రంలోకి అడుగు పెట్టగానే కళకళలాడే కొబ్బరిమొక్కలు స్వాగతం పలుకుతాయి. ఆ వెనకాల అరటి, ఆకుపచ్చగా పూసావని బెండ, వంగ (పూసా పర్పుల్), డి.ఎల్. 6-9 బీన్స్, పొట్ల, బీర, అలసంద, గోగు, తోటకూర, కేగ–వంటి రకరకాల కాయ, ఆకుకూరల మొక్కలున్నాయి. ఇవన్నీ కూడా విత్తనాల కోసం పెంచబడుతున్నవి.

నాలుగు ఎకరాల మేర వున్న ఈ మొక్కలు ఆరోగ్యంగా, కాయలతో నిండుగావుండి, వాటిపట్ల అక్కడి విత్తనాల ఉత్పత్తి ఉద్యోగి శ్రీ కె. వి. నరసింహం శ్రద్ధకు ప్రతీకలుగా వున్నాయి.


'ఈ కేంద్రం ప్రారంభించి పదేళ్ళు ఇంకా నిండలేదు. అయినా ఈ కేంద్రం 68–69 లో రు 6000ల విలువగల విత్తనాలను ఉత్పత్తి చేసింది. 70–71 నాటికి ది 7000/ రు కు పెరిగింది. మున్ముందింకా పెరుగుతుంది. ఇకనుండి విత్తనాలను పోషకాహార బ్లాక్‌లన్నిటికి సరఫరా చేస్తాము' అని వివరించారు ఉత్సాహవంతులయిన అక్కడి జిల్లా వ్యవసాయ అధికారిసా శ్రీ ఎస్. సీతాపతిరావు

ఈ విత్తనోత్పత్తి ప్రోత్సాహకరంగా వుంది. అంతకన్న ఆసక్తి రేకెత్తించగది అక్కడి కొబ్బరినారు పెంపకం. ఈ నారు పెంపకాన్ని పర్యవేక్షిస్తున్న ఉద్యోగి శ్రీ రామకృష్ణారావు–'ఇప్పుడు ఏటా 30,000 కొబ్బరినారు మొక్కలకు గిరాకీవుంది. ఇక్కడ 20,000 మొక్కలుత్పత్తి చేయాలి అన్నది లక్ష్యం–' అన్నారు.

ఇక్కడి విశేషం – 'మలయన్ సెమిటాల్' అన్న రకం కొబ్బరిమొక్కల పెంపకం. ఇది స్థానిక తూర్పుగోదావరి రకం, 'ఉద్దానం' రకం కన్న ఎన్నో విధాల మేలయినది అంటూ సీతాపతిరావు వివరించారు– 'ఈ మలయన్ సెమిటాల్ రకం కొబ్బరిచెట్టు మన చెట్ల ఎత్తులో సగమే వుంటుంది. 3–4 ఏళ్ళలో కాపుకు వస్తుంది. 35–40 సంవత్సరాల పాటు కాస్తుంది. ఈ రకం చెట్టు ఏటా 120 కాయలదాక ఇస్తుంది. దీనిలో గుజ్జు ఎక్కువ. కొబ్బరి కూడా ఎక్కువ. 70 శాతందాక నూనె నిస్తుంది. ఈ రకం మొక్కల్ని 325 దాక పెంచాము. వీటిలో 210 నీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వారి సముద్రతీరాన నాటారు. ఇక్కడ కూడా సముద్రతీరపు క్షారపూరితమయిన గాలిలో ఇవి ఎంత బాగా పెరుగుతాయి అనేది గమనించదగిన అంశం'.

ఇట్లా ఉత్సాహపూరితులయిన ఉద్యోగుల కృషితో సర్వతోముఖంగా కృషిచేసే ఈ కేంద్రం అనకాపల్లి కీర్తి మరొక పతాకం ఎగురవేయనుండటంలో సందేహం లేదు.

[ఎఫ్ ఐ యు.]



అనకాపల్లిలో కొత్తగా ప్రారంభించబడి పనిచేస్తున్న కొబ్బరినారు, కూరగాయల విత్తనాల వుత్పత్తి కేంద్రం–పర్యవేక్షకుడు శ్రీ ఎస్. సీతాపతిరావు 'మలయన్ సెమిటాల్' కొబ్బరి మొక్కలను పరిశీలిస్తున్నారు.

క్రిమి నాశక ఔషధములను

పొడిగా చల్లడంకంటే నీటిలో కలిపి చల్లడం ప్రయోజనకరం'

మొక్కలకు పట్టే తెగుళ్ళను అరికట్టుటకు క్రిమినాశక ఔషధములను మనదేశములో పొడిరూపములో చల్లడం జరుగుతూంది. ఈ పొడి, దీనిని చల్లుటకు వుపయోగించే పరికరములు చౌకగా లభించుటయే దీనికి కారణము.

అయితే, క్రిమినాశక ఔషధములను పొడిరూపములో చల్లినప్పుడు ఎంత జాగ్రత్త తీసుకున్నా 20 నుండి 30 శాతం పొడిని మాత్రమే మొక్కలు వినియోగించుకొనగలుగుతున్నాయి. మిగిలినది గాలికి ఎగిరిపోయి, వృధా అవుతూంది. అందుచేత క్రిమినాశక ఔషధములను పొడిరూపములో మొక్కలపై చల్లుటకంటె నీటిలో కలిపి చల్లడం లాభదాయకమైనది. ఈ మందులను నీటిలో కలిపి మొక్కల పై చల్లుట వలన అన్ని మొక్కలకూ సమానముగా అందుతాయి. గాలికి, వర్షానికి కొట్టుకొని పోవు. ఈ పద్ధతివలన క్రిమినాశక ఔషధములు తక్కువ మోతాదు ఎక్కువ నీటిలో కలిపి లాభదాయకముగా వుపయోగించవచ్చును. అందుచేత మొక్కలకు పట్టే తెగుళ్ళను అరికట్టుటకు క్రిమినాశక ఔషధములను పొడిరూపములో చల్లుటకంటె నీటిలో కలిపి చల్లుట చాలా మంచిపద్ధతి అని తేలింది.

కొన్ని ప్రాంతములలో క్రిమినాశక ఔషధములను చల్లుటకు తగినంత నీరు లభించకపోవుట వలనను, వీటిని చల్లే యంత్రములు లభ్యముకాకపోవుటవలనను చల్లే పద్ధతులు తెలియకపోవుట వలనను వీటిని పొడిరూపములో చల్లడం జరుగుతూంది. ముఖ్యముగా మెట్టప్రాంతములైన

ఐ. సి. ఎ. ఆర్.

గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, మైసూరు రాష్ట్రములలో తగిన నీటిసరఫరా లేకపోవుటచే జొన్న, సజ్జ, గోధుమ, బార్లీ, కంది, పసుపు, వేరుసెనగ, ఆముదము, ప్రత్తి మొదలైన పంటలకు పట్టే తెగుళ్ళ నివారణకు ఈ పద్ధతి అవలంబించబడుతూంది.

10 శాతము బి. హెచ్. సి. ని ఎకరమునకు 8 కి. గ్రా. ల చొప్పున పంటకు చల్లిన 24 గంటలలో 80 శాతము బాగా ఎదిగిన పురుగులు నశించినట్లు హైదరాబాద్ లోని రాజేంద్రనగర్‌లో కనుగొనబడింది. దీనిని పొడి రూపములో చల్లినప్పుడు 60 శాతము పీడలు మాత్రమే నశించాయి.

1968 జూలైలో రాజేంద్రనగర్‌లో జరిపిన పరిశోధనలననుసరించి సెనగ మొక్కల ఆకులపైన 10 శాతము డి. డి. టి. నిగాని, బి. హెచ్. సి. నిగాని ద్రవరూపములో చల్లినప్పుడు ఎర్రగొంగళి పురుగులు పూర్తిగా నశించినట్లు తేలింది. అయితే, వీటి పొడి చల్లినప్పుడు ప్రత్యేకమైన ఫలితమూ కనపడలేదు. క్రిమినాశక ఔషధములను ద్రవరూపములో చల్లినప్పుడు మందు ఆకుల పైభాగమునకు అంటుకొనుట వలన తీవ్రమైన గాలులకు కొట్టుకొనిపోదు. అందుచేత గొంగళి పురుగులకు బాగా అంటుతుంది.

క్రిమినాశక ఔషధములను నీటిలో కలిపిచల్లే పద్ధతివలన ఒక ఎకరం నేలకు 8 నుండి 10 కి. గ్రా. క్రిమినాశక ఔషధమును చల్లుటకు సుమారు 4 లేక 4.5 లీటర్ల నీరు సరిపోతుంది. 'లోవాల్యూమ్' స్ప్రేయర్ తో మందును చల్లినప్పుడు కావలసిన నీటి పరిమాణము కూడా తగ్గుతుంది. ఈ పద్ధతివలన మందు ...

—తరువాయి 8 వ పేజీలో

ఆంధ్రోద్యమం–6 నెలల డైరీ

ఫిబ్రవరి

1 తేది:

'విరసం' అధ్యక్షపదవికి శ్రీశ్రీ రాజీనామా– విరసం కార్యవర్గం వేర్పాటును బలపరుస్తూ చేసిన ప్రకటనకు నిరసన– సమైక్యతలోనే తెలుగుదేశం బహుముఖాభివృద్ధి అన్నారు.

కాంగ్రెస్ సమావేశం జరగాలని కొమ్మారెడ్డి వగైరా ఐదుగురు ఎం. పి. ల ప్రకటన. గిరిగారితో బ్రహ్మానందరెడ్డి చర్చలు. ఏపీనియన్‌పోల్ జరగాలన్నారు వాజ్‌పాయ్.

శంకరగిరి నెల్లూరులో కాల్పులు జరిగాయి. వెండోడులో రైళ్ళు ఆటగాయించారు.

2 తేది:

యాదవ్‌నుండి జలగం వెంగళరావుకు ఆహ్వానం– వి. వి. అనావశ్యకత– యాదవ్ వి. వి. ని వ్యతిరేకించలేదు– వేర్పాటు నాయకులతో చర్చలు జరగాలని ప్రధానికి భీమ్ సేన్ చెప్పింది.

3 తేది:

నర్సాపూర్‌పేటలో సంయుక్త కార్యాచరణ సమితి ఏర్పాటైంది. రైళ్ళ ఆపుదల ఆటంకాలు సరకుల రవాణా మానివేసింది.

బి. రెడ్డి, ఎరికొండదు నాయకులు రేపు ఢిల్లీ పోతున్నామన్నారు.

కంపవెళ్ళే ఫిష్ మెట్లు తొలగింపు– విజయవాడ వివాదం నెల్లూరు రైల్వే ఆస్తుల నాశనం.

19 తేదిలోగా రాష్ట్రవిభజన జరగాలన్నాడు చెన్నారెడ్డి. శ్రీశ్రీ విరసం అధ్యక్ష పదవికి యిచ్చిన రాజీనామా పునరాలోచించుకుంటున్నాడు.

4 తేది:

తమ నాయకుడు వి. వి. కి ఢిల్లీ నుండి ఆహ్వానం రాలేదు గనుక తాము చర్చలకు పోవడం విరమించుకున్నామన్నారు మంత్రులు. వేర్పాటు వాదమయ్య ఏదైనా నేలచెర్రుకూడా ఆందోళన కారణం.

ఎన్జీవో సంఘ కార్యవర్గం నర్సాపురం పేటలో సమావేశమై ప్రత్యేక రాష్ట్రం వచ్చేదాకా సమ్మెకొనసాగించాలని తీర్మానించింది.

వెంకటస్వామి, కొత్త రఘురామయ్యకు కేంద్రమంత్రివర్గంలో స్థానం–

5 తేది:

పి. వి. తో చర్చించడానికి కాంగ్రెసు అధ్యక్షుని సుముఖత. మహావిద్యార్థి నాయకుడు పి. పి. పెట్టిన గడువు తీరిపోయింది

6 తేది:

ఆంధ్ర, తెలంగాణా వేర్పాటువాద ఎం. పి. ల జాయింట్ ఫ్రంట్ ఏర్పాటు చేశారు.

సంయుక్త కార్యాచరణ సమితి పట్ల ఆంధ్రనేత వాయిదా మాటల తానేరాం అసంతృప్తి.

7 తేది:

హింసతో కాకుండా, శాంతియుత మార్గంలోనే పరిష్కారం కనుక్కోవాలని ఆంధ్ర నాయకులకు ప్రధాని హెచ్చరిక.

చెన్నారెడ్డిగారి ప్రజల్ రిలే దీక్షలు ప్రారంభించింది. మొదటి రోజు చెన్నారెడ్డి, మల్లికార్జున్, లక్ష్మీనరసయ్య నిరాహార దీక్ష పూనారు.

ప్రధాని తను ఢిల్లీకి ఆహ్వానించినట్లు పి. వి. ప్రకటన–చర్చలకు సుముఖత

విభజన అనివార్యమని నీలం సంజీవరెడ్డి ప్రకటన.

నెల్లూరులో కలరాయిప్పాం–హాస్పిటల్ మూతవల్ల రోగుల బాధ వర్ణనాతీతం.

బలవంతంవల్ల విభజన జరగదని ప్రకటన యిచ్చారని ఎం. ఎల్. ఎ. పాగా పుల్లారెడ్డి చెప్పారు.

8 తేది:

ప్రధాని పిలిస్తేనప్పు ఢిల్లీ వెళ్తానని చెప్పాడు పి. వి. అప్పుడైనా రెండురోజుల వ్యవధి కావాలన్నాడు. ఎవరైనా ఢిల్లీ చర్చలకు వెళ్ళదలచుకొంటే అది వ్యక్తిగత హోదాలోనే అన్నాడు.

మందు పార్లమెంట్ లో చర్చలు జరగాలని ఢిల్లీ వర్గాల ఆలోచన

9 తేది:

జలగం, కృష్ణమూర్తినాయుడు, మూర్తిరాజు ఢిల్లీవెళ్ళారు. సెర్చ్ విజయవాడ, గుంటూరు రహస్య పర్యటన

నెల్లూరులో సంయుక్తసమితి అధ్వర్యంలో జరిగిన స్త్రీ మహాసభలో వికెటింగ్.

—తరువాయి 10 వ పేజీలో

పేరారెడ్డిపల్లె దగ్ధం!

65 ఇండ్లు, గడ్డివాములు, దిబ్బలు, ధాన్యం, పశువులు సర్వం అగ్నికి ఆహుతి!

తే 8-5-73 దీ మధ్యాహ్నం 12 గంటలకు పేరారెడ్డి పల్లె పూర్తిగా దహనమైంది. అది అల్లూరు పంచాయతీలో చేరినది. కావలి రోడ్డు నుండి ఉమా రోడ్డు నెల్లూరు రోడ్డు, అల్లూరు రోడ్డు కూడలిలో వుంది. అల్లూరుకు రెండు మైళ్ళు. హృదయ విదారకంగా వుంది ఆ దృశ్యము. గ్రామమునకు పడమరగా ఓ చిన్న ఇంటిలో రగ్గ నిప్పు గ్రామాన్నంతా దహించివేసింది. 65 ఇండ్లు, 40 గడ్డివాములు, దిబ్బలు, వాములలోని నిప్పు ఇంకా ఆరలేదు. ఆర్పేందుకు నీరు లేదు. చెట్లతో కూడా కాలిపోయ్యాయి. ఒకమంది కోడెదూడ సంటి పాటుగా పెండు కొని కాలిపోయింది. అప్పటికి అలాగే వుంది. షుమారు 30 పశువులు, 24 గొర్రెలు, మేకలు, కోళ్ళు కూడా కాలిపోయ్యాయి. మహసూలు చేసికొని ఇండ్లలో పోసికొన్న ధాన్యము 60 పుట్లు, 25 పుట్లు మిరపకాయలు, 10 పుట్లు వేరుశనగకాయలు కాలిపోయ్యాయి. అల్లూరు ఆర్. ఐ. గారు లెక్కలు తీస్తున్నారు. అంతా షుమారు 7, 8 లక్షలు నష్టముంటుందని అంచనా. సమస్తం గా 9 తేదీ వెళ్ళి చూచివచ్చాను. 600 మంది నిరాశ్రయులయారు. వీరిలో (ప్రస్తుతము పాకలేసుకొని) 30 కుటుంబాలు జీవిస్తున్నాయి. వారి ఆకలి బాధలు త్వరగా తీర్చవలసిన బాధ్యత ప్రభుత్వానిది. పట్టించుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. 8 తేది సాయంత్రము 5 గంటలకు ఫైర్ ఇంజను వచ్చింది. ఏమి చేసింది? దానికేం సాధ్యమౌతుంది? తీవ్రమైన ఎండ, పశువులు గాలి సంచరిస్తున్నాయి. జనసమ్మర్దమై దూరముగానున్న 30 వడ్లవారి ఇళ్లు మాత్రం కాలలేదు. —మా. వి

అప్పారావుపాళెం గెరిల్లా పోరాటం

అల్లూరు తాలూకా అప్పారావుపాళెంలో 29 తేదీ ఇరువర్గాల మధ్య గెరిల్లా పోరాటం జరిగిందట. పూర్తి వివరాలు ఇంకా తెలియలేదట.

—తరువాత 12 వ పేజీలో

పల్లెలు

కావలి కాలేజి హాస్టలుకు పోలీస్ రక్షణ

కావలి కాలేజి విద్యార్థుల్లో, అందునా హాస్టలు విద్యార్థుల్లో వున్న రాజకీయ విభేదాలు తరచు కొట్లాటలకు దారితీయటం, పరిస్థితి ఉద్రిక్తం కావడం కావలి సంవత్సరాల్లో సర్వసాధారణమై పోయింది. ఈ సంవత్సరమూ ఆ సంప్రదాయానికి భిన్నంగా పోలేదు ఆ విద్యార్థులు!

మొన్నరోజు క్రితం శంకరయ్య అనే విద్యార్థి కొట్టాడు; మరికొన్ని దెబ్బలు తగిలాయి; కొట్టినవానికి ఐదు రూపాయలు జరిమానా విధించారు ప్రిన్సిపాల్. అది చాలా ఆకారాల కొత్త ఘర్షణలకు దారితీసింది. బి. ఎ ఫైనల్ ఇయర్ విద్యార్థి ఒకరు రాళ్ళదెబ్బలకు గురైౖ, మరొకరిని ఆస్పత్రిలో చేర్పించినారు. ఇంకో విద్యార్థికి బుగ్గమీద గాయం తగిలింది. విద్యార్థులలోని వివిధ వర్గాలలో ఉద్రిక్తత పెరిగింది. ఇది ఏ పరిణామాలకు దారి తీస్తుందోనని కేటివాళ్ళ హాస్టళ్ళకు పోలీస్ రక్షణ ఏర్పాటు చేశారు. కొత్త సంఘటన లేదు; పరిస్థితి ప్రశాంతంగా వున్నట్లే!

విద్యార్థులలోని ఈ తీవ్ర రాజకీయాలకు కొందరు లెక్చరర్లే కారణమని ప్రజలను కొంటున్నారు ఇవాళే కాదు, ఎప్పుడూ ఈ విధంగానే అనుకోవడం జరుగుతుంటుంది. లెక్చరర్లలోని రాజకీయాలే, విద్యార్థులనుకూడా చీలుస్తున్నాయనే అవ

—తరువాత 11వ పేజీలో

అలగాయపాళెం హత్య— 15 రోజుల తర్వాత శవం బయటపడింది!

పట్టపగలు నిర్జనమైనా గ్రామాన్ని హతమార్చారు మానులాంటి మనిషిని నిమిషంలో కడతేర్చారు ఇంటితో పోలేదు; అప్పటికప్పుడే అక్కడికక్కడే గోతితీసి ఆ శవాన్ని త్వరంగా పూడ్చిపెట్టేసి, చేతులు దులుపుకొని బయట పడ్డారు 15 రోజులు ఏమీ జరగనట్టు, తామేమీ చేయనట్లు మామూలుగా సొదాగా ఊరులో తిరిగారు.

ఒంగోలువార్తలు

ఇట్లాంటి సంఘటన ఏదైనా సినిమాలోనో నాటకంలోనో నవలలోనో చూస్తే అసహజమని, అసంభవమని కొట్టి పారేస్తాం. కానీ మన కళ్ళముందే మన సమాజంలోనే జరిగింది. ఎక్కడో కాదు— కందుకూరు తాలూకా కరేడు మజరా అలగాయపాళెం అనే కుగ్రామంలో! ఎప్పుడో కాదు— మొన్న మార్చి 4 తేది మిట్ట మధ్యాహ్నం!

పాదమేకల రమణయ్య అనే యాదవ కులస్థుడు ఆరోజు మధ్యాహ్నం తప్పిపోయిన మేకపిల్లను వెతుక్కోడానికి ఊరికి దగ్గరలోవున్న కట్టడివికి వెళ్ళాడు. అంతే— ఆనాడు తప్పిపోయాడు. సాయంకాలం ఇంటికి చేరలేదు; మర్నాడూ రాలేదు; ఆవతలికోజూ రాలేదు.

అతని సోదరుడు పాదమేకల చెంచు కృష్ణయ్య మూడు రోజులు ఎదురుచూశాడు. రమణయ్య రాకపోవడంతో, ఆయువు తెలియక పోవడంతో అతనికి అనుమానం కలిగింది. 7 తేది లింగసముద్రం పోలీసు స్టేషనులో రిపోర్టిచ్చాడు వాళ్ళేదో దర్యాప్తు అని, అదనీ ఇదనీ కాలం వెళ్ళబుచ్చారు.

ఇట్లా వుండగా మనే తికోట సర్పంచ్ గొర్రెలకోటయ్య, ఉలవపాడు సర్పంచ్ చెంచు కోటిరెడ్డి శవం ఆచూకీ బయటికి తీశారు. 19 తేది డి.వై. ఎస్. పి శ్రీ బి. నారాయణప్ప సమక్షంలో, అనేక వందల గ్రామస్థుల ఎదుట రమణయ్య శవం బయటికి లోడతీశారు.

మేకపిల్లకోసం అడవికి వెళ్ళిన పాదమేకల రమణయ్యను మోటుపల్లి వెంకయ్య, పాదమేకల శంకరయ్య అనేవాళ్ళు చెంపదించారట. వాళ్ళకు, రమణయ్యకు ఏవో స్పర్థలు వున్నాయట. అవి తీర్చుకోడానికి ఆ యుద్ధం తయారయ్యి, అడవిలో రమణయ్యను చంపి, పూడ్చిపెట్టి పైన

—తరువాత 11 వ పేజీలో

మాటకచేరి

★ గోపి ★

★ చరిత్రలో డాక్టరేట్ పొందిన మరొక నెల్లూరీయుడు

★ 200 ఏళ్లనాటి నాణాలు—70 దేశాల స్టాంపులు

నెల్లూరు వెంకటరమణయ్య, కనకంగారి రామచంద్రయ్య, రాయప్రోలు సుబ్రహ్మణ్యం గారల తర్వాత చరిత్ర పరిశోధనలో డాక్టరేట్ పొందిన మరొక నెల్లూరీయుడు— వి. ఆర్. సి. కాలేజి లెక్చరరు శ్రీ సి. వి. రామచంద్రరావు. 'మధ్యయుగ ఆంధ్రదేశంలో అర్వాచీన గాంగులు, సూర్యవంశ గజపతుల నాటి సమాజం, పరిపాలన' (Some Aspects of Administration and Society in Medieval Andhra (A. D. 1038-1538) under the later Eastern Gangas and the Suryavamsa Gajapathis) అనే చరిత్రకారంశంపై ఆయన చేసిన పరిశోధనకు కర్ణాటక యూనివర్సిటీ (ధార్వార్) పి హెచ్. డి. ఇచ్చింది. బహుశా రామచంద్రరావు పరిశోధన చేసిన విశయం తక్కువ వ్యవధిలో చేసి మరెవ్వరూ పిహెచ్ డి పొంది వుండరేమో!




డాక్టర్ సి. వి. రామచంద్రరావు

రామచంద్రరావు థీసిస్‌లో అంతవరకు చారిత్రకుల దృష్టికి రాని అనేక శాసనాలు, తాళపత్ర గ్రంథాలు, తెలుగు సారస్వతం పరిశీలించాయి. ఇటీవల వెలుగులోకి వచ్చిన శాసనాలనేకం రామచంద్రరావు పరిశోధనకు సహకరించాయి. గజపతుల కాలం నాటి సామాజిక పరిస్థితులను ప్రతిబింబించే వ్యాసాలు కూడా ఈ ఒక్క సిద్ధాంతమే కాక ఒక పిస్తుమెండ్ వాడి మొత్తుంది. గజపతుల కాలంనాటి సామాజిక పరిస్థితులను ప్రతిఫలించే పత్రాలు పరుదగ్గరలో రాసిన ప్రాచ్యశాస్త

—తరువాత 12 వ పేజీలో

మీ ట్రాన్సిస్టర్లకు ఫిలిప్స్ బాటరీ సెల్సునే వాడండి

PHILIPS



డిస్ట్రిబ్యూటర్సు:
బాబు ఎలక్ట్రానిక్సు - కాపువీధి - నెల్లూరు.

నెల్లూరు కబుర్లు

విహారిక...

స్వాగతం!

మరీ వారం రోజులుగా సెగలు పొగలు కక్కిన మండుటెండలు తగ్గిపోయాయి! మృగశిర కార్తె రాకుండానే, ఊరట కలిగించే వాతావరణం ఏర్పడింది!

ఈ అధిక ఉష్ణోగ్రత అనుభవం క్రొత్తదేమీ కాదు. కాని సంవత్సరాలు గడిచేకొద్దీ కొద్దిపాటి ఉష్ణోగ్రతను కూడా తట్టుకోలేకపోతున్నాము. కారణం ఏమిటో మరి! బహుశా వర్షాలు తక్కువై, భూమి వేడెక్కిపోవడం కారణంగా, తట్టుకోలేకపోతున్నామేమో! 110 డిగ్రీలకే నెల్లూరీయులం తట్టుకోలేకుంటే, 115-120 డిగ్రీలున్న విజయవాడ, భద్రాచలం ప్రజలు ఎట్లా జీవిస్తున్నారో కదా!

వారం రోజుల దుర్భరమైన తాపం తర్వాత గురువారం (10వ తేదీ) రాత్రి వచ్చిన చిరుజల్లులు, గురువారం నుండి శుక్రవారం చల్లగా, హాయిగా వుంది. ఈ వాతావరణం మార్పుకు, ఈ చల్లదనానికి స్వాగతం చెబుతూ! ప్రచండమైన ఎండలకు తీక్షణమైన ఎండలకు మాచక్రం గ్రాము ఈ చల్లదనం ఇట్లానే కొనసాగాలని కోరుకుందాం!

6 తేదీ నుండి 10 తేదీవరకు నెల్లూరులో అధిక ఉష్ణోగ్రత వివరం దిగువ ఇస్తున్నాము —

తేదీ	సెంటిగ్రేడ్	ఫారన్‌హీట్
6	40.3 డిగ్రీలు	104.5 డి
6	40.6 ,,	105 1 ,,
7	42 9 ,,	109.2 ,,
8	43.4 ,,	110.1 ,,
9	43.3 ,,	109.9 ,,
10	42.4 ,,	108 3 ,,
11	37 9 ,,	100 2 ,,

ఒక వివరణ

"మొత్తానికి బంద్ అనిపించలేదు" అన్న గతవారం మా వ్యాఖ్యలోని భావాన్ని కొందరు సరిగా గ్రహించినట్లు లేదు. "ఏమండీ! అన్యాయం" అంటూ అడిగారు శ్రీనివాసమహల్ వేదిక నుండి ఒకరు. ఆఫీసులన్నీ మూయించాము, అన్నీ బంద్ అయ్యాయి మీరు బంద్ సరిగా జరగలేదని వ్రాయడం అన్యాయంగా ఉంది గారు అని 'అభిమాని'.

బంద్ జరగలేదు అంటే మా భావం బంద్ విఫలమైందని కాదు; విజయవంతం కాలేదని కాదు. పూర్వంవలె ప్రజా జీవితం స్తంభించిపోయినట్లు కనిపించలేదనే మా ఉద్దేశ్యం. ఆఫీసులన్నీ మూసివేయించి వున్నా ఆ నిశ్శబ్దం... 'అభిమాని' చెప్పినట్లు జిల్లా పరిషత్ ఆఫీసు వగైరా చేయబడినా పాలకులు విడిచి రాకపోవడం ఉంది... [illegible] బంద్ అనిపించలేదు అన్నాము; అంతేకాని బంద్ అనిపించలేదు అన్నమాట. అసలు వ్యాపారులు బంద్‌కు అంగీకరించినా వ్యాపారాలు సాగించడంతో... ఇప్పుడు బంద్‌కు నిర్బంధాలు, పోలీసులు అవసరం లేదు; ఒక కరపత్రం పంచితే చాలు, ఆటోమేటిక్‌గా అంతా బంద్ అయిపోతుంది. అయినప్పటికీ బంద్‌లను గూర్చిన వివాదానికి ఆస్కారం లేదు.

'అభిమానం' వుంటే భావాన్ని సరిగా గ్రహిస్తారు. అక్కసుతో ఎట్లా అర్థమవుతుంది?

పౌరుని ఆందోళన

నెల్లూరు టవున్ పాత లోకరు ఇలా వ్రాస్తున్నారు—

అయ్యా!

మీ పత్రిక స్థానికమైనప్పటికీ టవున్ ప్రజల కావలసిన మరిన్ని ఇతర విషయాలు వ్రాస్తున్నందుకు అభినందిస్తున్నాను. నిత్యజీవితావసర వస్తువుల ధరలు ఏ విధంగా మండిపోతున్నాయో చూడండి—

1) ఉదయం కిలో రూ 4-25 వున్న చింతపండు మధ్యాహ్నం 5-25, సాయంత్రం 6-00 లు.

2) నూనె ఉదయం కిలో 7-15, మధ్యాహ్నం 7-40, సాయంత్రం 8-00.

3) మైదా ఉదయం కిలో 1-50, సాయంత్రం 2.00.

4) రవ్వ ఉదయం కిలో 1-50, సాయంత్రం 2-25.

5) గోధుమలు ఉదయం కిలో 1-30 సాయంత్రం 1-55 మొదలు 1-60.

ఇదేమాదిరి చక్కెర, దినుసులు ఒక్కొక్క రకపు ప్రతివస్తువు మండిపోతున్నది. ఈ పరిస్థితుల్లో మనిషి జీవితం ఎంత బాధాకరంగా, భారంగా వుందో విచారించే అధికార్లుగాని, ప్రజాసేవకులుగాని నిజాయితీగా కలిగి పట్టించుకోకపోవడం మా నెల్లూరుపౌరుల దురదృష్టమనుకోవాలి.

ఇంకో విషయం చూడండి: ప్రతిరోజు పత్రికలలో వచ్చినప్పుడు, రవ్వ, జొన్నలు... వరకు వంచకంకారాలు. అంబలం శ్రీరాములు, వాయిగుండ్ల వెంకటసుబ్బయ్య, నెల్లూరు విలేకరి అనదగినవారు... వగైరాలవద్దవున్న రవ్వ, మైదా పురుషోత్తం దొరకనున్నవి. దీనికి కారణం డి. ఎస్. ఓ. గారి ఆలస్యమేనా, అలక్ష్యమేనా? స్వయంగా కలుసుకొని అడిగితే నాకేమీ... కాల్పనికగా చూస్తున్నారు. సైకిల్ డి. ఆర్. ఓ. గారికి వంపుతాను అంటారు.

మా అర్థనాదాన్ని పత్రికద్వారానైనా వినిపించాలని వ్రాస్తున్నాను—

—ఇదీ ఆ పౌరుని లేఖ.

అయ్యా, ప్రభాకర!

ధరల విషయంలో మీరు వ్రాసింది అక్షరాలా నిజం. సామాన్య ప్రజల బ్రతుకులు దుర్భరంగా, దుస్సహంగా వున్నాయి. ధరల పెరుగుదల చూస్తే పరిస్థితులు విచిత్రంగా పుంజుకుంటున్నాయనే భయం తోచక మానదు. ఉత్పత్తులు కలుగుతున్నాయని కాని ఏమీ చేసేదేమి? ఎవరికి చెప్పుకోను? వినేవాడేడి? మిరెంత మౌనంగా విన్నపాలు చేసినా పత్రికలు అంత నిన్నపాయలో... యంగానే వున్నాయి. ఈ ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా ప్రతిఘటన లేక ఒక ప్రజోద్యమం వస్తే... వేలు జరుగుతుందని ఏమనాలి. ఏమైనప్పటికీ ఈ సమస్య పరిష్కారానికి మా పాత పత్రికలు తిరగేస్తే ఓపిక తెలుస్తుంది.

లక్ష్యమైన పరిస్థితి వస్తాయందరూ. ఈ విషయమై మాకు కలిగిన అనుభవం ఇది. కొన్ని దుకాణదారులు విచిత్రంగా చర్యతీసుకుంటారని ఆశిస్తాము. మీరు డి. ఎస్. ఓ. గారిని విమర్శిస్తున్నారు; ప్రతి చిన్న విషయానికి సహాయపడుతున్న డి. ఎస్. ఓ. మీదకూడా కొందరు ఆరోపిస్తున్నారు. అప్పుడే ఏమైంది, బియ్యం అమ్మకాలు — సంపదం కూడా పూర్తిగా వీరిచేతికి చిక్కితే, అప్పుడుంటుంది ప్రజల బాధ!

వర్ధమానసమాజం— మకోరెపై తీర్మానం

సాహిత్య రంగంలో నిరుపమానమైన కృషి, అసాధారణమైన సేవచేస్తూ, దిన దిన ప్రవర్ధమానమౌతున్న వర్ధమాన సమాజాన్ని అనవసరంగా, అకారణంగా రచ్చకెక్కించి, ప్రత్యర్థి కార్యకర్తల మీద లేనిపోని అభాండాలువేసి, నిందలు మోపి, నిరాధారాలు, నిష్కారణాలు అయిన ఆరోపణలు చేసి, అసత్యకరమైన అసహ్యకరమైన వ్రాతలు వ్రాసి, గబ్బుపట్టించాలని ప్రయత్నించి విఫలమైన సమాజ ఉపాధ్యక్షుడు శ్రీ మరుపూరు కోదండరామరెడ్డి వైఖరిని ఖండిస్తూ వర్ధమాన సమాజ కార్యవర్గం 8 తేదీన ఒక తీర్మానం చేసింది. ఆ సమావేశానికి శ్రీ ఆర్. ఎల్. రెడ్డిగారు అధ్యక్షత వహించారు. సభ్యులందరూ మకోరె ధోరణిని నిరసించారు. ఇట్లాంటి అప్రతిష్ఠాకరమైన చర్యలు మానుకోవాలని, సంస్థ శ్రేయస్సును దృష్టిలో వుంచుకొని ఇకమీదనైనా ఆయనిట్లాంటి పనులకు దిగకుండా వుండాలని ఆశిస్తూ తీర్మానించింది.

వర్ధమాన సమాజం అరవైఏళ్ళ జీవితంలో ఇట్లాంటి గర్హనీయ సంఘటన జరగడం ఇదే మొట్టమొదటిసారి; కట్టకడసారి కూడా ఇదే అయితే సంతోషిస్తాము. వ్యక్తిగత వైషమ్యాలకు, దూషణలకు సాహిత్య సమస్యా సంబంధమైన సంఘం ఇది. సంస్థకు అన్యాయం... వేదిక కాకూడదు... ధర్మరాజ మరుపూరు కోదండరామరెడ్డి గారి మనవి.

కవిత్రయ జయంతులు

విక్రమ సింహపురి సాహితీ కళాసమితి ఆధ్వర్యాన ఈ నెల 19, 20, 21 తేదీల సాయంకాలం టౌన్‌హాల్లో జరుగుతుంది. 19 తేదీన నన్నయ జయంతిలో తెలుగు కవిపండితులు శ్రీ అనుమల కృష్ణమూర్తి 20 సాయంకాలం ఎర్రన జయంతిలో వేదం వేంకటకృష్ణశర్మ, వి. ప్రసాద్ శ్రీ ఉదరంపల్లి సుబ్రహ్మణ్యశాస్త్రి, 21 తిక్కన జయంతిలో ఉపన్యాసకులు జగదీశ్వర ద్విపద బ్రహ్మశ్రీ ముక్కామల మధ్వరాయశర్మ ఉపన్యసిస్తారు. శ్రీ తిక్కవరపు రామిరెడ్డి సన్మానాలు స్వీకరిస్తారు.

దొంగబియ్యం

ఇదుకూరుపేట బి. డి. ఓ. శ్రీ ఎ. సుందరరామయ్య రైతులకు, బొగ్గవ్యాపారులకు పెద్ద వంద్యమైపోయారు! ఏప్రిల్ ఆఖరువారంలో దొంగతనంగా ప్రయాణిస్తుండిన రెండు బియ్యం లారీలను పట్టుకున్నారు. ఇది పెద్ద విజ్ఞప్తిగా నిలిచింది. వెయ్యికిపైగా బస్తాలు. ఇదిలావుంటే సరాసరి ఇట్లా దాదాపు పదివేల రూపాయల విలువ కలిగిన బియ్యం పట్టుబడినాయట.

అధికారిగా సుందరరామయ్యను అభినందించి తీరవలసిందే. ఇక, ఇటువంటి పోతుంటే రైతుకు ధరలవే!

కొత్త డి. ఆర్. ఓ. గారు బిలకళగ్గా వున్నారట. కంట్రోలు, మరుకటం, తహసీల్దార్, తరుణంలో కూడానైనా వాగరాజేస్తుంది!

సెంట్ జోసెఫ్స్ స్కూలు సంబరం



నెల్లూరు సెంట్ జోసెఫ్స్ ఇంగ్లీషు మీడియంస్కూలు వార్షికోత్సవం 5 తేదీ సంబరంగా జరిగింది. ఆర్. యల్. రెడ్డి అధ్యక్షులు వారు. చిత్రంలో ఎడమవైపు స్వాగతం చెప్తున్న ప్రధానోపాధ్యాయిని సిస్టర్ జోసెఫిన్; కుడివైపు- బహుమతి ప్రదానంచేస్తున్న కలెక్టరు సతీమణి శ్రీమతి ఇందిరాదేవి.

ఘరానా మోసం!

అవుల రంగస్వామి అని - డిస్మిస్ కాబడిన ఒక రివెన్యూ ఉద్యోగి ఘరానా మోసగాడుగా తయారై, పెద్దమనిషిని ఋజుచేసుకొంటూ దోపిడిచేస్తున్నాడు. మోసగాడని అనుమానించడానికి వీలులేదు; మోసమని సందేహించడానికి లేదు. పదహారణాల పెద్దమనిషి లా నమ్మకపలసిందే! అట్లా వుంటుంది అతని ప్రవర్తన!

పదిరోజుల క్రితం వచ్చాడు. 'రైతు' భవనంలో ఒక రాజకీయబాధితురాలు కాపురముంది. ఆమె పెన్షనుకు కూడా దరఖాస్తు పెట్టుకొనివుంది. రాజకీయ బాధితురాలుగా ఆమె పరిస్థితి అంతా విచారించుకొని వచ్చినట్లున్నాడు. పెన్షన్ పొందాలంటే, జైల్ సర్టిఫికేట్ కావాలి. అతనొక్కసారి రాజకీయబాధితురాలుగా గుర్తింపబడివుంటే, సర్టిఫికేట్ అవసరం లేదు, అమాదిరి జి. ఓ. వుంది అని చెప్పాడు. పాపం, ఆమె నమ్మింది! పూర్వం కూడా ఇట్లాగే ఒక అమ్మాయిని వుంచి, అట్లాంటివారికి మళ్ళీ కూడా ఎవ్వరికి ప్రభుత్వ వత్తాసు వున్నదని; కోవూరు తాలూకా రేగడి చెలికలో 68 ఎకరాలు రాజకీయ బాధితులకు కొత్తగా ఇస్తున్నారని, ఒక్క ప్లాటు ఖాళీగా వుందని, ఆప్లికేషను గిఫ్ట్ డీడ్ పూర్తిగా వంటకానికి సిద్ధంగా వుందని, మరురోజే కమిటీ మీటింగు జరగబోతున్నదని, ఆ మరురోజు వంటకం చేయటం తన నిబద్ధత, ఆ రికార్డు గిఫ్ట్ కాపీ, ఆమె దగ్గర రు. 45 పొందు... రశీదు తీసుకున్నాడు. ఆ వ్యవహారం మొత్తం 45 రూపాయలు వసూలుచేసుకొని మరురోజు వస్తానని చెప్పి, అంతులేకుండా పోయాడు. తాను స్పెషల్ ఆర్. ఐ. నని చెప్పుకున్నాడు.

ఈ వృత్తాంతం ఈ విమర్శను స్పష్టికి వచ్చినప్పుడే చెప్పాడు - అది ఘరానా మోసమని! తర్వాత తెలిసింది అతను చాల కాలంగా మోసంతోనే బ్రతుకుతున్నాడని, ఈ విధంగా అతను చేసిన మోసాలు అసంఖ్యాకాలని తెలిసింది. ఇలాంటి ఆరోపణలతోనే అతను ఉద్యోగంనుండి డిస్మిస్ చేయబడినాడట. ఇకనైనా ఎవ్వరూ మోసపోకుండుకని ఈ వృత్తాంతం ఇస్తున్నాము. అతను ఎరినట్లైనా వస్తే, పోలీసులకు పట్టివ్వండి; ఈ రాజకీయ బాధితులవంటి అభాగ్యులు, అమాయకులు ఇతని మోసానికి గురికాకుండా వుంటారు!

నెల్లూరు బజారు

మొలగొలుకులు (పాతవి) పుట్టి		750-00
,, (కొత్తవి)	,,	680-00
దొంగసంబర్లు	,,	580-00
ఐ. ఆర్. 20	,,	570-00
కేసర్లు	,,	500-00
ఈశ్వర్లు	,,	460-00
సజ్జలు	,,	980-00
జొన్నలు ,,	,,	900-00
రాగులు ,,	,,	780-00
ఉలవలు	తూము 1 కి	60-00
పిల్లిపెసలు	,,	69-00
పచ్చపెసలు	,,	115-00
మినుములు	,,	108-00
వేరుశనగకాయలు 10 కి.		24-50



మూడవసారిగా జిల్లాగ్రంథాలయసంస్థ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీ ఎం. హరిశ్చంద్రారెడ్డి


నీటిమట్టం

కలిగిరి రిజర్వాయరు	10.3 అ.
పల్లేపల్లి	3.6 అ.
నెల్లూరు చెరువు	9 7 అ.

పొరపాటు

గతవారం 6వ పేజీలో మునిసిపల్ వార్తలో - మాజీకలెక్టర్ శ్రీ వీరరాఘవన్ తండ్రి శివరావుగా ప్లానింగ్ కమిషనర్ సత్యమైనట్లు వ్రాశాము. వీరరాఘవన్ తండ్రిగారు కాదు; ఈ శివరావుగారు వేరు. ఈ పొరపాటుకు చింతిస్తూ, క్షమించవలసిందిగా కోరుతున్నాము. —సం.

వివాహమునకు—ముందు—వెనుక
పోయిన యవ్వనమును తిరుగపొందండి.



[illegible] మూత్రంలో ఇంద్రియం కలిసిపోవుట, నరముల బలహీనత, బహుమైన కర్మాల... నిపుణులైన డా. సూరజ్ చౌదరి గారిని సంప్రదించండి.

సూరజ్ చౌదరి డిస్పెన్సరీ కో-ఆపరేటివ్‌బ్యాంకు ఎదుట (మదీనా వారకంపెనీ ప్రక్కన) 16/112, ట్రంకురోడ్డు—నెల్లూరు.

ప్రకటన

నెల్లూరు ట్రంకురోడ్డులో వి. ఆర్. కాలేజీకి పుత్తరం. కనకమహల్‌కు దక్షిణంగానుని లేక ఉయ్యాలగేవ రోడ్డుమొదలు - చెంచురామానాయుడు పాక్కుకు పడమటగానని షుమారు నూరు అంకణముల ఖాళీస్థలము లేక యిల్లు ఖాళీస్థలమూని విక్రయించదలచుకొన్నవారు యీ క్రింది అడ్రసుకు వివరములతో తెలుపవలయును.

M/s. P. OBUL REDDY & SONS.,
TRUNK ROAD — NELLORE.



'ధర్మదాత'- 'ధర్మకర్త' శ్రీ ఆర్.ఎల్. రెడ్డి

[illegible] చే. ప.డితులచేత, పత్రికల చేత 'ధర్మదాత' అనే గాదు, 'ధర్మ ప్రభువు' అని కూడా పొగడ్తలంద వచ్చు; కాని తన వంతు ధర్మం చూస్తూ మిని వి[illegible]రహితంగా వర్ణ[illegible] [illegible] మార్చే [illegible] చే 'ధర్మదాత' అనిపించుకునే ధనికు లెవరైనా ఈ దేశంలో వున్నారో లేదో సందేహమే. కాని మన శ్రీ ఆర్.ఎల్. రెడ్డి మాత్రం వారిచేత 'ధర్మదాత' అని పి చు కునే తనేని మాత్రం [illegible] దేహం. అ నగ్జలైట్ గొడ [illegible] రోజుల్లో ఒక పోలిస్ [illegible] అ విషయం వెల్లడించాడు. లక్ష్మి నరసారెడ్డి [illegible] మామూలు [illegible] లో చెప్పుకునే [illegible] మాత్రం కాదు; గాంధీకి [illegible] తన ధనా నికి తాను ధర్మకర్త శ్రీ ఆర్.ఎల్. రెడ్డి.

[illegible] ధర్మకర్తే! అదుకనే సంపాద [illegible] పాప [illegible] [illegible] [illegible]. కాని [illegible] గౌరవం [illegible] [illegible] అ ధ్యాన్యంతో [illegible] ఆయన ధర్మదాత [illegible] [illegible].

ఆర్.ఎల్. రెడ్డిగారి [illegible] హైదరాబాదులో 12 లక్షల రూపాయలకు [illegible] హాస్పిటల్‌లో [illegible] 'మెట్ అండ్ బేబీ' [illegible] 35 వేల రూపాయలివ్వడం. [illegible] ఆర్.ఎల్. రెడ్డి [illegible] [illegible]. [illegible] ఆర్.ఎల్. రెడ్డిగారు [illegible] నెల్లూరు [illegible].

ఆర్.ఎల్. రెడ్డిగారి [illegible] [illegible]. [illegible] ఆర్.ఎల్. రెడ్డి [illegible] [illegible] విషయం.

ఆర్.ఎల్. రెడ్డిగారు [illegible] దానాలు [illegible]. ఆయన [illegible] నెల్లూరు [illegible] [illegible] మద్రాసు [illegible] హాస్పిటల్‌లో [illegible] 25 వేలు ఇచ్చారు. మద్రాసు, హైదరాబాదు, [illegible] 45 వేలు ఇచ్చారు; [illegible] 18 వేలు [illegible] నిర్మించారు. [illegible] [illegible].

[illegible] సంవత్సరం ముందు [illegible] [illegible].

